

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శుక్రవారం,17 అక్టోబర్ 2025

8 పేజీలు


## జీఎస్టీ సంస్కరణలతో పేద,మధ్య తరగతి

# ప్రజలకు ఊరట

- ఆర్థిక మాంద్యం నేపథ్యంలో విప్లవాత్మక నిర్ణయం
- వాహనాల ర్యాలీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జడ్‌పి చైర్ పర్సన్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక శాంతినగర్ నుండి గురువారం జిల్లా ట్రాన్స్‌పోర్టు కార్యాలయ ఆధ్వర్యంలో పోలీసు పెట్రోల్ బంకునుండి పాత బస్టాండు వరకు ఆటోలు, మాక్సీ క్యాబ్‌లు, మోటారు క్యాబ్‌లు, చిన్నకార్లుతో ర్యాలీని జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి,జిల్లాపరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ జెండా ఊపి,ర్యాలీని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టరుకె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో నిరుపేద, మధ్యతరగతి, ధనిక కుటుంబాలుతో సహా అందరికీ ఎంతో మేలు కలిగిందని అన్నారు.అందరికీఅవగాహన కల్పించాలని ఉద్దేశంతో జిల్లా పట్టణాలు నుండి గ్రామాలు వరకు ప్రతిరోజు ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని,అందులో భాగంగాఈరోజు వాహనాలు ర్యాలీని ప్రారంభించామని అన్నారు. ఆర్థిక మాంద్యం నెలకొన్న తరుణంలో జీఎస్టీ నాలుగు స్లాబులను రెండుకి కుదించి,కొన్నివస్తువులపై జీఎస్టీ తగ్గించడం, కొన్నింటిపై రద్దుచేయడంజరిగిందని తెలిపారు .ముఖ్యంగా కిరాణా సామాగ్రిపై గతంలో18 శాతం, 12 శాతం,5శాతం జీఎస్టీఉండేదని,ఇప్పుడు కొన్నింటపై 5 శాతం, కొన్నింటిపై జీరోశాతం చేసినట్లు తెలిపారు.పిల్లలు వాడుకునే పెన్నులు,పెన్సులు, ఎరేజర్స్ వంటివాటిపై టాక్స్‌లేదన్నారు.కొబ్బరి నూనె, టాల్కమ్ పౌడర్‌వంటివాటిపై టాక్స్ తగ్గించారని తెలిపారు.పేద మధ్య తరగతి వారికి నెలకు సుమారు రూ.12వేలు వరకు ఆదాఅయ్యేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్ననిర్ణయం ప్రజలు అందరికి ఎంతో మేలు జరుగుతుందని ప్రతికుటుంబం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలను మొట్టమొదటి సరిగా మద్దతు తెల్పిన ఘనత రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వమేనని అన్నారు.కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ప్రారంభించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్

- తరువాయి 2లో..

# మద్యం మంచిదా? కల్తీదా?

- స్కాన్ చేసే యాప్ అమలులోకి తెచ్చిన కూటమి సర్కార్
- పర్యవేక్షణకు ప్రత్యేక ఏర్పాటు - ఎక్సయిజ్ శాఖకు అదనపు భాధ్యత





**ఏలూరు,సూర్య ప్రతినిధి :** ఇంతకుముందు వరకు బార్లు, వైన్ షాప్‌లల్లో ఏది అమ్మితే అదే అసలు సిసలైన మందు అనుకునే వారు. అంతే టక్కున మింగేసేవారు.ఈ మధ్యన మార్కెట్ లో నకిలీ మద్యం ప్రవేశిపెట్టి ఆ వెను వెంటనే కూటమి ప్రభుత్వానికి చేడ్డ పేరుతేవాలనే ప్రయత్నం బట్టబయలు అయింది. దీనితో ప్రభుత్వం అప్రమత్తం అయింది. ప్రభుత్వ ప్రతిష్ట మసక బారే విధంగా చేసే ప్రయత్నాలకు కూటమి ప్రభుత్వం అప్రమత్తం అయింది. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్లు, వైన్ షాప్ లని అప్రమత్తం చేసింది.ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఇకముందు అంటే తక్షణమే అమ్మకానికి ముందే లిక్కర్ సీసాలను కచ్చితంగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు మూడు వందలకు పైగా ఉన్న వైన్ షాప్‌లు,పాతికపైగాబార్లు ఉన్నాయి. వాస్తవానికి ఇంతకు ముందు బయట చాటుగా అమ్మకాలు సాగేవి. చాన్నాళ్ళుగా లిక్కర్ బ్రాండ్‌లు కొన్ని తాగితే తేడా కొడుతున్నట్టు మద్యం ప్రియులు అప్పుడప్పుడు చెపుతూ వస్తున్నారు.దీనికి తోడు ఇటీవలే కల్తీ లిక్కర్ మార్కెట్ చొప్పించే ప్రయత్నాలు లును ప్రభుత్వం పసిగట్టి భగ్నం చేయటమే కాకుండా విచారణకు ఆదేశించింది.ఈ మేరకు ఏలూరు ఐజీ అశోక్ కుమార్‌సారద్యంలో ప్రత్యేకంగాసిట్ వేశారు. నకిలీ మద్యం బాగోతన్ని వెలికితీసిచట్ట పరంగా నివేదిక అందించాలిసిందిగా ఆదేశించారు.

**- ఇప్పుడు ఏం జరగ బోతుంది ? -**నకిలీ మద్యం గుట్టు బయటపడటంతో ప్రభుత్వం కూడా అప్రమత్తం అయింది. నకిలీకి అడ్డుకట్ట వేసేందుకు తక్షణ చర్యలుకు దిగింది. దీని ప్రకారం అన్ని వైన్ షాప్ లు, బార్లులో మద్యం విక్రయించే ముందు ఆయా బాటిళ్ల సీల్, మూత తప్పనిసరీగా పరిశీలన చేయాలి. దీనితో పాటు అన్ని బాటిళ్ళు స్కాన్ చేయాలి.ఈ విధానం అమలవుతుందా, లేదా అనేది తేల్చడానికి ప్రత్యేకంగా యాప్ అమలులోకి తెచ్చారు. ఇకముందు ఎక్కడైనా విక్రయించే మందులో

- తరువాయి 2లో..

## గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ యల్లా శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** ఎల్.అగ్రహారం గ్రామ పరిధి హైవేపై ఆది వారం గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వ్యక్తి మృతి చెందాడు.ఐదు రోజులుగా అతని కుటుంబ సభ్యులు వివరాలు తెలియకపోవడంతో తాడేపల్లి గూడెం ఏరియా ఆసుపత్రిలో గురువారం పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం తాడేపల్లిగూడెం రూరల్ పోలీస్ స్టేషన్‌కి చెందిన హెడ్‌కానిస్టేబుల్ యల్లా శ్రీనివాస్ గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి,మరోసారితన ద్రాతృత్వాన్ని చాటుకున్నారు.
గుర్తు తెలియని మృత దేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యల్లా శ్రీనివాస్ ను పలువురు అభినందిస్తున్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో

# ఆటో మొబైల్ రంగంలో ప్రజలకు మేలు

- సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై అవగాహన వాహన ర్యాలీ





**భీమవరం,మేజర్‌న్యూస్ :** సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ తగ్గింపుతో ఆటోమొబైల్‌రంగంలో ప్రజలకు చేకూరిన ప్రయోజనాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. వాహనాలపై భారీమొత్తంలో జిఎస్టి తగ్గింపు కారణంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రవాణా శాఖ, వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం భీమవరం లూథర్న్ హై స్కూల్ గ్రౌండ్ నుండి వాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా స్కూటీ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ ప్రారంభమై ప్రకాశం చౌక్, జెపి రోడ్‌ల మీదుగా కాస్మోపాలిటన్ క్లబ్ "భీమవరం జీఎస్టీబెనిఫిట్ బజార్‌వరకు కొనసాగింది. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, జిఎస్టి నోడల్ అధికారిటి.రాహుల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వాహన ర్యాలీ ద్వారా జీఎస్టీ తగ్గింపుతో సామాన్య ప్రజలకు కలిగే ప్రయోజనాలను అందరికీ అర్ధమయ్యేలా అవగాహన

- తరువాయి 2లో..

## భారీ స్థాయిలో కంటైనర్లలో గోవుల అక్రమ రవాణా

- బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ ఆధ్వర్యంలో అడ్డుకున్న కూటమి నేతలు
- అరకు నుంచి చిలకలూరి పేటకు అక్రమంగా తరలిస్తున్న వైనం

- మిగతా 2 లో..

పెదపాడు,మేజర్‌న్యూస్ :





# భారీ స్థాయిలో కంటైనర్లలో గోవుల అక్రమ రవాణా

**పెదపాడు,మేజర్‌న్యూస్ :** పెదపాడు మండలం కలపర్రు టోల్ ప్లాజా వద్ద వాహన సెస్సు వివరాలను పరిశీలించిన దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది 3కంటైనర్ లలో భారీగా తరలిస్తున్న దాదాపు 75 జీవాలగుర్తింపు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన నిర్వాహకులు సమాచారం అందుకుని ఘటన ప్రాంతానికి చేరుకున్న దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామసీత, బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ సహా వివిధశాఖల అధికారులు తమ వాహనాల్ని అడ్డుకుంటే తొక్కించుకుంటూ వెళ్ళిపోతామంటూ నిర్వాహకులు బెదిరింపుల కు పాల్పడ్డారంటున్న సిబ్బంది దెందులూరు. ఎఎంసి చైర్మన్, బిజెపి నాయకులు రంగంలోకి దిగటంతో పరారయిన నిర్వాహకులు ఎపి 39డబ్ల్యూ 4035, ఎపి39 డబ్ల్యూఇ 8528 సహా పలు కంటెయినర్లలో అక్రమంగా మూగజీవాలను కబేళాలు కి తరలిస్తున్నట్లు వెల్లడి గోవులను కాపాడి స్థానిక గోసంరక్షణ శాలకు తరలించడానికి ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాపై సహించం.రాక్షసంగా, క్రూరంగా గోవులను తరలిస్తున్నారు.దీని వెనుక ఉన్న వారిపై ప్రభుత్వం తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఏలూరు పార్లమెంట్ నాయకులు కృష్ణప్రసాద్ సహా పలువురు నాయకుల ఆధ్వర్యంలో లారీ నిలుపుదల చేయటం జరిగింది. ప్రతిసారి ఇలా పట్టుకోవటం గోశాలకు అందిస్తున్నాం, కానీ గో శాలల్లో నామ మాత్రపు చర్యలు వల్ల ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయి..ఇకపై అలా జరగకుండా ప్రభుత్వం మరిన్ని కటిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఇటువంటి ఘటనల్లో అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసి అరికట్టేల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. దెందులూరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గారపాటి రామసీత మాట్లాడుతూ అనధికారికంగా గోవులను తరలిస్తున్నారనే సమాచారం రావడంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను నిలుపుదల చేశామని తెలిపారు.

# గాంధీ నగర్ పాఠశాలకు రెండు ఫ్యాన్లు బహుకరణ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గాంధీనగర్ పాఠశాలకు ప్రముఖ దాత కామిశెట్టి అయ్యప్ప నాయుడు రెండు ఫ్యాన్ లను బహుకరించారు. వారికి పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్‌కె.దుర్గారాణి,సభ్యులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ప్రోత్సాహకులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు సహకారం ఎంతో అవసరమనీ. తద్వారా పాఠశాలకు మౌలిక వసతులు కల్పించుకొని.ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య నభ్యసంచడానికి ఎంతో సహకరిస్తాయని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిల్లా సురేష్ బాబు.టి మధుసూదన్ రెడ్డి. పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజనల్ మేనేజర్

**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణం లో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారిని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజనల్ మేనేజర్ రవి కుమార్ గుప్తా అమ్మవారిని గురువారం దర్శించు కొనుట జరిగినది.దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్‌కే. విజయలక్ష్మి ఆదేశాల మేరకు వారికి వేద ఆశీర్వాదం, అమ్మవారి చిత్రపటం, తీర్ధ ప్రసాదములు అందిం చుట జరిగినది.

# గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కావాల్సిన చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా రావులపాలెం సీఆర్సీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. 400 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సిఆర్పి సభ్యులను అభినందించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు సమతుల్య మైన పోషక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మన ఇంటి పరిసరాల్లో సేంద్రియ విధానంలో ఆకుకూరలు పండించి వినియోగించుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని సూచించారు. కిషోర బాలికల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు సేవాభావంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# చేయి చేయి కలుపుదాం - అమరావతిని నిర్మిద్దాం





**కలిదిండి/కైకలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే యువతి యువకులు సేవా స్ఫూర్తి పెంపొందేలా సామాజిక బాధ్యతను గుర్తించి ముందుకు రావాలని, అమరావతికి జీవం పోద్దాం. రూ.116 లు సాయం చేద్దాం,చేయి చేయి కలుపుదాం – అమరావతిని నిర్మిద్దాం అని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఇచ్చిన పిలుపు మేరకు కలిదిండి సుగుణ డిగ్రీకళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులతో కలిసి ప్రిన్సిపల్ అధ్యక్షతన మండల తాసిల్దార్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రాజధానికి నిర్మాణానికి నేను సైతం అంటూ ఒక్కొక్కరు క్యూఆర్ కోడ్ ద్వారా సిఆర్డిఏ ఖాతాకు రూ.116 రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులను ,ఉపాధ్యాయులను డాక్టర్ అంబుల మనోజ్ శాలువ కప్పి సత్కరించారు. ఈసందర్భంగా వైష్ణవి పిలుపుతో అన్ని వర్గాల నుండి విశేష స్పందన వస్తుందని చిన్న వయసులోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసంపడుతున్న తపన అభినందనీయమని తహసిల్దార్ కొనియాడారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రత్నారావు మాట్లాడుతూ వైష్ణవి తండ్రి మనోజ్ సహకారంతో అమరావతి అభివృద్ధి కోసం కృషి చేస్తూ రాజధానికి నిధులు సమీకరణలోను కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో పేద,మధ్య తరగతి ప్రజలకు ఊరట

మొదటిపేజి తరువాయి

కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకునివెళ్ళి జీఎస్టీ ఫలాలు అందరికీ అందేలా మనమంతా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో ఉప రవాణా కమీషనరు షేక్ కరీం,వాణిజ్యపన్నులశాఖ జాయింటు కమీషనరు నాగార్జున రావు,నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్,కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వరరావు,వివిధశాఖలు అధికారులు,ఆటోలు, మాక్సీక్యాబ్‌లు, మోటారు క్యాబ్‌లు,చిన్నకార్లు డ్రైవర్లు,పాల్గొన్నారు.

# మద్యం మంచిదా? కల్తీదా?

మొదటిపేజి తరువాయి

తేడావస్తేతీవ్రంగా పరిగనిస్తారు.ఈ విధానంతో మందు బాబులు కొంత ఊపిరి పీల్చుకొన్నారు. ఇంతకుముందు మాదిరిగా కాకుండా షాప్ యజమానిని భాద్యడుగా పేర్కొన్న బోతున్నారు. దీనితో విక్రయాలలో భాద్యత లేదని యజమాని తప్పించు కోవడానికి వీలు లేదు.గతంలో జంగారెడ్డి గూడెంలో జరిగిన సంఘటనలు ఇంకా ప్రజలు మరచి పోలేదు.అప్పటిలో చోటుచేసుకున్న మరణాలు, కారణాలుపై కూడా కూటమి ప్రభుత్వం సిట్‌ని నియమించింది.తగిన నివేదికను సైతం ప్రభుత్వంకు సిట్ అందించిన వాటి వివరాలు ఏవీ వెల్లడి కాలేదు.ఈమధ్య నే ఏలూరు నగరం కూడా ఒకరు మద్యం సేవించి కుప్పకులడం జరిగింది. దీనిని కూడా అబ్కారి శాఖ తీవ్రంగా పరిగణలోకి తీసుకొనివిచారణచేపట్టింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఈమధ్య ఈ విషయాన్ని ప్రస్థావిస్తూ కావాలని కొందరు ప్రభుత్వంకు మచ్చ తీసుకు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని వారి ఆటలు సాగ వని చెప్పారు. మొత్తం మీద మద్యం మరొక ఒరవడి ఆరంభమైంది.

# జీఎస్టీ తగ్గింపుతో ఆటో మొబైల్ రంగంలో ప్రజలకు మేలు

మొదటిపేజి తరువాయి

కల్పించనున్నట్లు చెప్పారు. 350 సీసీ బైక్,అంతకంటే తక్కువ ఉన్న ప్రతి బైక్ మీద జీఎస్టీ బాగా రేటు తగ్గిందని,దీని వల్ల సామాన్య వినియోగదారులు సైతం బైకులు కొనుగోలు చేయడానికి చక్కటిఅవకాశం లభించిందని పేర్కొన్నా రు. ముఖ్యంగా ఈ పండుగల సీజన్‌లో దసరా నుంచి దీపావళి వరకు ఎక్కువ మంది బైక్స్ కొనుగోలు చేయడానికి ఇది దోహదపడుతుందని వివరించారు. ఈ విధంగా జీఎస్టీ రేటు తగ్గడం వల్ల, బైక్ డీలర్స్‌కి కూడా విపరీతంగా విక్రయాలు పెరిగి, దీర్ఘకాలిక ప్రయోజనం కలగనున్నట్లు తెలిపారు.ఈ ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, వాణిజ్య పన్నులశాఖ డిప్యూటీ కమిషనర్ కె.పి శైలజ, జిల్లా రవాణా అధికారి కే.ఎస్.ఎం.వి కృష్ణారావు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కొప్పర్తి అప్పారావు, జీఎస్టీవో డి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, బ్రేక్ ఇన్స్పెక్టర్ కె.ఎస్.ఆర్ ప్రసాద్, తహసీల్దార్ రావి రాంబాబు, ఎంపీడీవో ఎన్.మురళి గంగాధరరావు, రవాణా శాఖ సిబ్బంది,ఆటోమొబైల్ రంగ మేనేజర్లు,కొత్త ఆటో రిక్షాలు,ఆటో డ్రైవర్ సేవాలో లబ్ధిదారులు, తేలికపాటి వాణిజ్య వాహనదారులు, తేలికపాటి మోటారు వాహనదారులు (కార్లు), ద్విచక్ర వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుతం రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతోంది

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలంరావులపాలెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, రాష్ట్ర కార్యదర్శులు కర్రీ పాపారాయుడు, చింతలపాటి శ్రీనివాస రాజు, పాటి శివ కుమార్, చెల్లుబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే కొత్తపేట నియోజకవర్గంలో బయట గవర్నమెంట్ షాపులో 190 రూపాయలకు దొరికే మద్యం బండారు వారి బెల్ట్ షాప్‌లో 230 రూపాయల అమ్ముతున్నారని, మా నియోజకవర్గంలో యూరియా దొరకదు గానీ కల్తీ మద్యం మాత్రం పుష్కలంగా దొరుకుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ రైతులకు వారంలోగా వేతనాలు చెల్లించాలి



**– కాటాల వద్ద గెలలు ఏరివేత ఆపాలి : ఎపి రైతు సంఘం డిమాండ్**

**జీలుగుమిల్లి మేజర్ న్యూస్:**ఆయిల్ పామ్ రైతులు గెలలు తోలిన వారంలో పేమెంట్స్ చెల్లించాలని, కాటాల వద్ద గెలలు ఏరివేత ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం దర్భ గూడెం గ్రామంలో పర్యటించి ఆయిల్ పామ్ తోటల్లో గెలలు పరిశీలించి రైతులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతా రామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, మండల అధ్యక్షులు దాసరి జానకిరామరెడ్డి మాట్లాడారు.రైతులు పామాయిల్ గెలలు తోలిన 15 రోజులు వరకు పేమెంట్స్ చెల్లించడం లేదని ఫలితంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.నవభారత్ ఫ్యాక్టరీ పరిధిలో గెలలు తోలిన మరుసటి రోజు పేమెంట్స్ చెల్లించాలంటే టన్నుకు వంద రూపాయలు వసూలు చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం,ఉద్యాన శాఖ జోక్యం చేసుకుని అన్ని ఫ్యాక్టరీల పరిధిలో వారం రోజుల్లోపుగా రైతులకు పేమెంట్స్ చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈనెల 30,31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.


## డాక్యుమెంట్స్ పోయినది

పొన్నమండ వరాలబాబు, తండ్రి, పెద్ద నాగేశ్వరరావు, ఆంజనేయస్వామి గుడిదగ్గర, కట్టుపాలెం,యలమంచిలి మండలం, ప.గో.జిల్లా, ఎపి.

ఎ.పి ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా సొంత ఇల్లు ఆర్సిసి బిల్డింగ్ ఆర్ఎస్ నెంబర్ 57/4 దగ్గర డోర్ నెంబర్ 2-4 ,0.03 సెంట్లులో ఇలపకుర్రు శివారు కట్టుపాలెంలో ఉంది.సేల్ డీడ్ లింక్ డాక్యుమెంట్లు నెంబర్.3116/2013, తేదీ 23-05-2013, పాలకొల్లు,sroలో రిజిస్ట్రేషన్ అయి ఉన్నవి.ఈఆస్తి ఒరిజినల్ సేల్ డీడ్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 5100/2007 తేదీ 22-10-2007తమ్మావీర్రాజు,తండ్రి చెంచునాయుడు పేరున ఉన్నాయి. ఈడాక్యుమెంట్స్ జెరాక్స్ తీయడానికి పాలకొల్లు సెంటర్‌లోని జెరాక్స్ సెంటర్‌కు 12-09-2025న బైక్‌పై వెళ్ళగా దారిలో పడిపోయాయి. ఎంత వెతికినా ఎక్కడ నా ఒరిజినల్ డాక్యుమెంట్స్ దొరకలేదు ఎవరికైనా దొరికినా దయచేసి అందజేయగలరు

**నా సెల్ నెంబర్:8340897655**


# ఎవరి చెత్తను వారే భద్రపరుచుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ అంజయ్య**



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** స్థానిక మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ఎం అంజయ్య గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘమునకు సంబందించి 15వ వార్డు, గోదావరి నదిప్రక్కన గల బరియల్ గ్రౌండ్ సమీపన ఉన్న డంపింగ్యార్డు విషయమై ఓసూరి దేవేంద్ర ఫణికర్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. దీని ఫలితంగా ఆ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ నిర్వహణకు ఇబ్బంది ఏర్పడిందన్నారు.గతంలో డంపింగ్ యార్డు కొరకు వేములదీవి గ్రామంలో2014 వ సంవత్సరంలో ఐదు ఎకరాలు 12వఆర్థిక సంఘ నిధుల నుండి రూ.26లక్షల 25 వేలకు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారిద్వారా కొనుగోలు చేశారు.కానీ అక్కడ ప్రజలు సదరు ప్రదేశము నందు చెత్త వేయరాదనితీవ్ర అభ్యంతరములు తెలిపారు అన్నారు.తదుపరి రుస్తుంబాద గ్రామం లో.2024 వ తేదీన నాలుగు ఎకరాల 20 సెంట్లు రూ.3,కోట్ల 45 లక్షల 68 వేలకు రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి ద్వారాకొనుగోలు చేశారు.కానీ అక్కడ ప్రజలు కూడా ఆ ప్రదేశము నందు చెత్త వేయరాదనితీవ్ర అభ్యంతరములు తెలిపియున్నారు. ప్రస్తుతంకొనుగోలు చేసిన సదరు రెండు ప్రదేశములలో చెత్త వేయుటకు ఆయా గ్రామస్తులు అభ్యంతరములుతెలిపి ఉన్నందున, నరసాపురం పట్టణ శివారులో గల 15వ వార్డు, గోదావరి నది ప్రక్కన గల బరియల్ గ్రౌండ్ సమీపన ఉన్న డంపింగ్ యార్డు నందు చెత్తనువేయుట జరుగుచున్నది. కానీ ఇప్పుడు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారిఆదేశములు మేరకు అక్కడ చెత్త వేయుటకు వీలుపడదు. అందుపై నరసాపురం పురపాలక సంఘంవారు 28 వ వార్డు నందు ఉన్న పురపాలక సంఘం వారి స్థలం అయిన తుంగపాటి వారి దొడ్డి నందునరసాపురం పురపాలక సంఘం నందు రోజు వారి సేకరించిన చెత్తను చేయుటకు (తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుటకు) తాత్కాలికముగా వేయుట జరిగినది.సదరు ప్రక్రియను వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజలు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసియున్నారు.కావున నరసాపురం పట్టణ ప్రజలందరూ ఎవరి ఇండ్లలో ఉత్పత్తి అయిన తడిచెత్తను వారే హెూమ్ కొంపోస్టింగ్ చేసుకోవలసినదిగా, పొడి చెత్తను మున్సిపల్ వాహనమునకుఅందించి నరసాపురం పురపాలక సంఘం వారికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# పెద్ద కార్యంలో పచ్చని మొక్కలు పంపిణీ



**ఆచంట/పాలకొల్లు, మేజర్ న్యూస్:** ఆచంట మండలం వల్లూరు గ్రామంలోని కాసాని వారి పాలెంలో ఇటీవల మరణించిన మట్టా విజయలక్ష్మి పెద్ద కార్యంకు హాజరైన బంధుమిత్రులకు విజయలక్ష్మి గుర్తుగా కుటుంబ సభ్యులు గులాబీ మొక్కలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పర్యావరణంకి హాని కలిగించే వస్తువులను పంపిణీ చేసే కన్నా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పంపిణీ చేయడం సమాజానికి శ్రేయస్కరం అని గులాబీ మొక్కలను అందజే స్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మట్టా శ్రీమన్నారాయణ, మణికంత, ఉదయభాను, రుత్విక, మిద్దే దుర్గా రమేష్,లావణ్య,బత్తిన శివ కుమార్, లీలా కుమారి తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.


ఆర్.ఓ.సి.నెం.83/2007/ఏ1

పురపాలక సంఘ కార్యాలయం,
నరసాపురం, తేది : 15.10.2025

## బహిరంగ వేలం నోటీసు

నరసాపురం పురపాలక సంఘమునకు సంబంధించి ఈ దిగువ తెలిపిన వివిధ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సుల యందు గల ఖాళీగా ఉన్న షాపు రూములను మూడు సంవత్సరముల కాలపరిమితికి లీజుకిచ్చుటకు గాను ది.23.10.2025వ తేదీ గురువారం ఉదయం 11.00 గంటలకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీ కమీషనర్ వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. కావున సదరు వేలమును ఆమోదించుటకు గాని లేక ఎట్టి కారణములు చూపకయే నిరాకరించుటకు గాను గౌరవ కౌన్సిల్ వారికి అధికారము కలదు.

| క్రమ సంఖ్య | షాపింగ్ కాంప్లెక్స్ వివరములు | షాపు రూము నెంబరు | సాల్వెన్సీ రూ. | ధరావత్తు రూ. |
|---|---|---|---|---|
| 1. | యర్రమిల్లి నారాయణమూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | ఫస్ట్‌ఫ్లోర్ నందలి షాపు :- జనరల్ : 13,15,16 | రూ.1,00,000/- | రూ.50,000/- |
| 2. | డా॥ కొప్పర్తి వేణుగోపాలరావు మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | గ్రౌండ్‌ఫ్లోర్ నందలి షాపులు :- జనరల్ : 6,9,11 మరియు 21 నెం.షాపులు | రూ.75,000/- | రూ.50,000/- |
| | | ఫస్ట్‌ఫ్లోర్ నందలి షాపులు :- జనరల్ : 1,3,5,9,10,12,14,15,17,18,19, 20,21,23 మరియు 24 నెం.గల షాపులు | రూ.75,000/- | రూ.50,000/- |
| | | ఫస్ట్‌ఫ్లోర్ నందలి షాపు :- షెడ్యూలు తెగలు :- 8 నెంబర్ గల షాపు | -- | రూ.50,000/- |
| | | ఫస్ట్‌ఫ్లోర్ నందలి షాపు :- షెడ్యూలు కులము : 22 నెంబర్ గల షాపు | -- | రూ.50,000/- |
| | | ఫస్ట్‌ఫ్లోర్ నందలి షాపు :- వికలాంగులు :- 6 నెంబరు గల షాపు | రూ.75,000/- | రూ.50,000/- |
| 3. | పార్క్ రోడ్డులో గల రేకుల షెడ్డు షాపు రూములు | జనరల్ షాపు :- 1 నెంబర్ గల షాపు | రూ.1,00,000/- | రూ.50,000/- |
| 4. | శ్రీ మండా సత్యనారాయణ మూర్తి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఫిష్ మార్కెట్ | జనరల్ షాపులు :- 4,7,8,33,34,38 నెంబరు గల షాపులు | రూ.1,00,000/- | రూ.50,000/- |
| | | నాయీ బ్రాహ్మణులు :-31 నెంబరు గల షాపులు | రూ.1,00,000/- | రూ.50,000/- |
| | | వికలాంగులు :- 32 నెంబరు గల షాపులు | రూ.1,00,000/- | రూ.50,000/- |
| 5. | శ్రీ మహాత్మాగాంధీ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | జనరల్ షాపు :- 4 నెంబర్ గల షాపు | రూ.50,000/- | రూ.25,000/- |
| 6. | శ్రీ జవహర్ లాల్ నెహ్రూ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ | జనరల్ షాపులు :- 2,3,6 మరియు 7 నెంబరు గల షాపులు | రూ.50,000/- | రూ.25,000/- |

షరతులు : 1) గెజిట్ నోటీఫికేషన్ నెం.72, తేది : 03.11.2021, గెజిట్ నోటిఫికేషన్ నెం.110, తేది :07.07.2009 మరియు గెజిట్ నోటిఫికేషన్ నెం.28, తేది :16.08.2019 మరియు గెజిట్ నోటిఫికేషన్ నెం.13, తేది : 22.01. 2024 గల షరతులకు లోబడి సదరు వేలం పాట యందు పాల్గొనవలెను. 2) పై తెలిపిన షాపు రూములలో రిజర్వడు కేటగిరికి చెందిన షాపు రూములకు గాను 6 నెలల లోపుగా తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రములతో పాటుగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అర్హులు అగుదురు. 3) పై తెలిపిన షాపింగ్ కాంప్లెంక్స్ నందలి 6 మరియు 32వ నెంబర్ షాపులు వికలాంగులకు చెందినవైయున్నందున సదరన్ సర్టిఫికెట్‌తో దరఖాస్తు చేసుకున్న వికలాంగ అభ్యర్థులు మాత్రమే అర్హులు. 4) బహిరంగ వేలంలో పాల్గొను షెడ్యూలు కులము మరియు షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులు సాల్వెన్సీ సర్టిఫికేట్ దాఖలు పరచవలసిన అవసరం లేదు. 5) పురపాలక సంఘమునకు బకాయిలు ఉన్న యెడల అట్టివారు వేలము నందు పాల్గొనుటకు అనర్హులు.

అందుపై సదరు పాటలో పాల్గొనదలచిన వారు పై తెలిపిన విధముగా సాల్వెన్సీ సర్టిఫికెట్ మరియు ధరావత్తు సదరు వేలం పాటకు ముందుగా దాఖలు పరచి వేలం పాటలో పాల్గొనవచ్చును. ఇతర వివరములు కొరకు కార్యాలయపు పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ఇందుకు సంబంధించి పొందుపరచబడిన నిబంధనలు మరియు షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనవలెను.

(సం). ఎమ్.అంజయ్య
కమీషనరు
నరసాపురం పురపాలక సంఘం

# వేతనాలు విడుదల చేసేంతవరకు విధులు బహిష్కరిస్తాం



– పారిశుధ్య కార్మికుల హుకుం

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్** : జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మెడికల్ కాంటాక్ట ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 4వ రోజు గురువారం హాస్పిటల్ ఎదుటధర్నా నిర్వహించి విధులను బహిష్కరించారు. ఈసందర్భంగాసంఘంగౌరవాధ్యక్షులుజంపన వెంకట రమణరాజు, ఎఐటియుసి మండల కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ సానిటరీ వర్కర్స్ కి గత 4 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని,దీంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్ కి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. చాలీచాలని వేతనాలతో కడు దుర్భరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న పారిశుద్ధ కార్మికుల కు,ప్రభుత్వానికి ఏజెన్సీల పేరిట దళారుల వ్యవస్థను కొనసాగించడం సహేతుకముకాదని విమర్శిం చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన కాంట్రాక్ట్ ఏజెన్సీను తొలగించి ప్రభుత్వమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు,వేముల రాజు, మేరీ, దయామని, ప్రభావతి,సీత,కృష్ణవేణీ,జె. దుర్గారావు, పాల్గొన్నారు.

## అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో దీపావళి టపాసుల రవాణా నిషేధం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్** : ఆర్టీసీలో అన్ని రకాల బస్సుల్లో దీపావళి టపాసుల రవాణా చేయడం పూర్తిగా నిషేధం అని ఏపీఎస్ ఆర్టీసీ కార్గో పార్సిల్ విభాగం ఆర్.ఎం.ఈ. మాధవ్ అన్నారు. సాధారణ తనిఖీ లలో భాగంగా మండలం లోని మార్టేరు ఆర్టీసీ కార్గో కార్యాలయం,పెనుగొండ బస్టాండ్ లో ఉన్న కార్గో పాయింట్ లను తనిఖీ చేశారు. రానున్న దీపావళి సందర్భంగా దీపావళి టపాసులు ఆర్టీసీ కార్గో ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉందని,అయితే ప్రస్తుతం మందుగుండు సామాగ్రి నిషేధిత జాబితాలో ఉండటం వలన ప్రమాదకరం కనుక బుక్ చేయవద్దు అని సదరు పాయింట్ ల సిబ్బందికి తెలిపారు. తక్కువ ధరలకే,తక్కువ సమయంలో విలువైన మీ వస్తువులను ఆంధ్రప్రదేశ్ లో అన్ని ప్రాంతాలకు,తెలంగాణలో హైదరాబాద్, భద్రాద్రి, కొత్తగూడెం కమ్మం,పాల్వంచ. సూర్యాపేట, ఇతర రాష్ట్రాలలో చెన్నై, బెంగళూరు, గంగావతి వంటి ప్రాంతాలకు సరుకు రవాణా చేస్తామని అయన అన్నారు. సరకు రవాణా,ప్రయాణ అవసరాలకు ఆర్టీసీసేవలు వినియోగించుకోవాలని, మార్టేరు పాలకొల్లు రోడ్ లో గల కార్గో పాయింట్ నందు పార్సెల్ బుకింగ్, టికెట్ బుకింగ్ సేవలు పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇక్కడ కార్గో పాయింట్ ను బస్టాండ్‌కి దగ్గర ఉండేలా ఏర్పాటు చేయమని స్థానిక కార్గో ఏజెంట్ బాణాల శ్రీనివాసరావుకి అయన సూచించారు.

## భట్లమగుటూరు లూథరన్ చర్చ్‌లో ఘనంగా 21వ వార్షికోత్సవం



**పెనుమంట,మేజర్ న్యూస్** : భట్లమగుటూరు లో ఆంధ్ర ఇవాంజికల్ సెంట్ పీటర్స్ లూథరన్ చర్చ్ నందు 21వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.

దేశ ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు గ్రామ ప్రజల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, కార్యక్రమం తర్వాత గ్రామ ప్రజలకు ప్రేమ విందు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో సంఘ పారిస్ పాస్టర్ కొసన్నం డేవిడ్ రాజ్, సంఘ సిఆర్ బాలు ప్రదీప్, పిసిసి గండి నవీన్, ట్రెజరర్ కటికతల చిరంజీవి, జాయిన్ ట్రెజరర్ జలజాల నాగరాజు, సంఘ పెద్దలు పొలామూరి రమేష్, పొలామూరికిరణ్, నేలపాటి రాజు, కటిక తల రామకృష్ణ, సంఘస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదలకు,వ్యవసాయ కార్మికులకు భూమిపై హక్కు కల్పించాలి




– 22న ఐటిడిఎ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

**ఏలూరు,మేజర్ న్యూస్:** భారతదేశంలో , ఆంధ్రప్రదేశ్లో నూటికి 70 మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, అటువంటి రంగంలో పనిచేస్తున్న గ్రామీణ పేదలకు, వ్యవసాయ కార్మికులకు భూమిపై హక్కు కల్పిస్తే దేశము,రాష్ట్రము త్వరితగతిన అభివృద్ధి సాధిస్తాయని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య అధ్యక్షత వహించారు. కార్యకలాపాల రిపోర్టును బీకేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిహెచ్ కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో బికేఎంయు నాయకత్వాన, రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు నిర్వహించి లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములను ప్రజలకు పంచిన ఘనత బికేఎంయుకు ఉందని ఆయన తెలిపారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లో భూ పోరాటాలకు వ్యవసాయ కార్మిక సంఘానికి, సిపిఐకి పెట్టింది పేరని అన్నారు. జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఏజెన్సీ ఏరియాలో గత మూడు దశాబ్దాలుగా గిరిజనులు ,గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఈ నెల 22వ తేదీన బుట్టాయిగూడెం మండలం కన్నాపురం వద్ద ఉన్న ఐటిడిఎ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరుగు నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మడిమి కామయ్య, కే ఆనంద్,జిల్లా సహాయ కార్యదర్శులు గోలిమే బాల యేసు,కూరాకుల బాబురావులతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు ముళ్ళగిరి లాజరు, గుమ్మడి లక్ష్మీ నారాయణ,తాడిగడప జయరాజు,బుగ్గల ప్రభాకర్ రావు, సూర్యచంద్రరావు, యడ్లపల్లి రమేష్, గుదే ఆశీర్వాదం తదితరులు మాట్లాడారు.

## బిక్షాటన చేసే వారికి ఆహార పొట్లాలు అందించిన జేబీరా విద్యార్థులు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఆకలితో ఉన్న వారిని ఆదుకునేందుకు మండలంలోని సీతారాంపురం లో గల జేబీరా విద్యాసంస్థల విద్యార్థులు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా గురువారం పట్టణంలో భిక్షాటన చేసే వారిని గుర్తించి వారందరికీ ఆహార పొట్లాలను అందించారు. ఆకలితో అలమటించే వారికి తమ వంతు కర్తవ్యం ఈ కార్యక్రమం చేపట్టినట్లు విద్యార్థులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని తలపెట్టిన విద్యార్థులను విద్యాసంస్థల వ్యవస్థాపకులు జాకోబు బీరా, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జోసెఫ్ బీరా విద్యా సంస్థల డైరెక్టర్ ఫిన్నీ బీరా, అకాడమిక్ డైరెక్టర్ శారా బీరా, ప్రిన్సిపాల్ జయరాజ్ తదితరులు అభినందించారు.

## సోమయాజులపల్లి మత్స్యకారులతో కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజ



**కర్నూలు/నరసాపురం ,మేజర్‌న్యూస్** :ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం సోమ యాజులపల్లి గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. గురువారం ఆ గ్రామాన్ని పెద్దిరాజు సందర్శించటంతో గ్రామంలో సందడి నెలకొంది. సోమయాజు లపల్లి చెరువును తన సాన్నిధ్యంతో తాకి, గ్రామ మత్స్యకార కుటుంబాల్లో కొత్త ఆశలు రేపారు. చైర్మన్‌గా ఆ గ్రామంలో పెద్దిరాజు పర్యటించి మత్స్యకారులతో ముఖాముఖి ఏర్పాటు చేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామంలోని మహిళా మత్స్యకారులు టీ లక్ష్మీదేవి, టీ దేవమ్మ,గ్రామ పెద్దలు టీ వెంకటరమణ, హనుమన్న, రామాంజనేయులు,రాఘవేంద్ర, శివాంజనేయు లు,గంగాధర్, హరికృష్ణ,చంద్రశేఖర్,చిన్న వెంకటరమణ గ్రామ యువతతో సమావేశమయ్యారు. ఆధారన్ ప్రోగ్రాం, ప్రభుత్వ పథకాలు, ఇన్సెంటివ్లు, మత్స్యకార అభివృద్ధి కార్యక్రమాలు పై లోతైన చర్చ జరిపి,మూల స్థాయిలో సమస్యలను పరిష్కరించే మార్గం చూపారు. ప్రతి చెరువు మూలం మన బలం ౦ మత్స్యకారుడు అభివృద్ధి చెందితే గ్రామం వెలుగుతుంది అని ఈ సందర్భంగా పెద్దిరాజు అన్నారు.

### రాష్టనికి గూగుల్ తీసుకురావడం మంత్రి లోకేష్ పనితీరుకు నిదర్శనం

– టిడిపి మహిళా సీనియర్ నేత మేఘలా దేవి హర్షం



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** విశాఖపట్నంకుకు గూగుల్ హబ్ రావడం నారా లోకేష్ పని నిబద్ధతకు నిదర్శనం అని రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శి, సీనియర్ నాయకురాలు గంగిరెడ్ల మేఘలా దేవి అన్నారు. మేఘలా దేవి ఇంటి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు ఒక యజ్ఞం లా నిరంతరం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రానికి దొరికిన ఒక ఆణిముత్యంగా లోకేష్ ను మేఘలా దేవి అభివర్ణించారు. లోకేష్ లాంటి యువ నేత నిరంతర కృషి వల్ల రాష్ట్రం త్వరలోనే దేశంలోని ఉన్నతశ్రేణి ఐటీ హబ్‌గా మారనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖలో కార్యకలాపాలు ఆరంభిస్తే భారతదేశం ఎఐ రాజధానిగా ఆంధ్ర ప్రదేశ్ గుర్తింపు పొందుతుందన్నారు. సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో,ఐటీ ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ కృషితో కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఎసెంచర్ వంటి ప్రపంచస్థాయి కంపెనీలన్నీ క్యూ కడుతున్నాయని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# ఈ నెలాఖరునాటికి జిల్లాలో 12,345,రాష్ట్రంలో 3 లక్షల గృహప్రవేశాలు





- లక్ష్య సాధనలో వెనుక బడిన అధికారులు,సహాయకులపై చర్యలు
- ఈ నెల18న హౌసింగు డే నాడు అవగాహన సదస్సులు నిర్వహించాలి
- సమావేశానికి హాజరుకాని ఐదుగురు ఇంజనీరింగు అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో గురువారం జిల్లాలో "గృహనిర్మాణాలు ప్రగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇండ్ల నిర్మాణాలు 12,345 టార్గెట్ కాగా 10,565 పూర్తి చేసి ఇంకా 1,780 ఇండ్లు పూర్తి చెయ్యకపోవడంపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు.మండలాలవారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు.బాగా వెనుకబడిన మండలాలు డిఇ,ఎఇ, ఇంజనీరింగు అసిస్టెంటు, మండల ఇన్చార్జిలతో టార్గెట్ వెనుకబడుట కారణాలను చెప్పమని జిల్లా కలెక్టరు నిలదీశారు. వారం రోజుల్లో 403 ఇండ్లను పూర్తి చేసి, మిగిలిన ఇండ్లను ఈనెల చివరినాటికి పూర్తి చెయ్యాలని ఆదేశించారు. సమావేశానికి హాజరుకాని 5 మంది ఇంజనీరింగు అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చెయ్యాలని జిల్లాగృహనిర్మాణశాఖపిడి జి.సత్యనారాయణను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల చివరినాటికి 3 లక్షల ఇండ్లను సమూహిక గృహప్రవేశాలకు సన్నాహాలు చేస్తుందని, మన జిల్లా 12,345 ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధంచెయ్యాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు లక్ష్య సాధనలో అధికారులు కలిసికట్టుగా పనిచేసి మంచి ప్రగతిని సాధించాలని, లక్ష్య సాధనలో వెనుకబడిన ఆయా అధికారులు, సహాయకులుపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ నెల18వ తేదీ హౌసింగు డే (ప్రేరణ) రోజున లబ్ధిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించాలని, నేను రెండు సదస్సులకు హాజరవుతానని అన్నారు. గృహ నిర్మాణాలలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లను తొలగించి అవసరమైతే కొత్తవారిని నియమించుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ నెల చివరినాటికి నూటికినూరుశాతం ఇండ్లను పూర్తి చేసి పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహనిర్మాణ పిడి జి.సత్యనారాయణ, ఇఇలు, డిఇ లు, సహాయ ఇంజనీర్లు, ఇంజనీరింగు అసిస్టెంట్లు, మండల ఇంచార్జిలు, జిల్లా గృహ నిర్మాణశాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా జనసేన నేత నాగకృష్ణ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** పచ్చదనం సుందరీకరణ విభాగం ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటీ ఫి కేషన్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా పోలవరంకు చెందిన పాదం నాగ కృష్ణ నియమితులయ్యారని జనసేన నాయకుడు మున్సిపల్ కౌన్సిలర్ వలవల తాతాజీ తెలిపారు. గురువారం నాగకృష్ణ స్థానిక మున్సిపాలిటీ కమీషనర్ కె.వెంకట రమణని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డైరెక్టర్ నాగ కృష్ణను, కమీషనర్ రమణ వలవల తాతాజీ సన్మానించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ సుందరీకరణ విషయంలో డైరెక్టర్ తో కలిసి ముందుకు వెళతానని తెలిపారు. తాతాజీ మాట్లాడుతూ కష్టపడిన కార్యకర్త నాగ కృష్ణను గుర్తించి పచ్చదనం,సుందరీకరణ విభాగం రాష్ట్ర డైరెక్టర్ పదవికి ఎంపిక చేయటం పై కూటమి ప్రభుత్వం కు అభినందనలు తెలిపారు.డైరెక్టర్ నాగ కృష్ణ మాట్లాడుతూ నా మీద పెట్టిన బాధ్యతలు ను సక్రమంగా నిర్వహిస్తాననీ పట్టణం సుందరీకరణ విషయంలో అందరితో కలిసి ముందుకు వెళతానని తెలిపారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ కు సీనియర్ నేత కరాటం రాంబాబు,జిల్లా జనసేన కార్యదర్శి కరాటం సాయి బాబు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య మంత్రి చంద్రబాబుకు, నియోజకవర్గం ఇంచార్జి, తదితర పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లోజనసేన నాయకుడు ఏపూరి సతీష్ రాజేష్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగంతోనే ఆర్థిక అంతరాల తగ్గింపు సాధ్యం




**ఏలూరు,మేజర్‌న్యూస్:** సహకార రంగంతోనే ఆర్థిక అంతరాల తగ్గింపు సాధ్యం అని ది విశాఖ పట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ డైరెక్టర్ ఆచార్య నన్నపనేని అంజయ్య పేర్కొన్నారు. 2025 ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా సహకార వ్యవస్థ ప్రాధాన్యత, లక్ష్యాలు వివరించడానికి ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ఏలూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో సహకార సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ మానవాళి మనుగడ సహకార రంగంతోనే మరింత ఉన్నతంగా మారుతుందన్నారు.దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద బ్యాంకుగా ఆవిర్భవించిన ది విశాఖ పట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ పేద,మధ్యతరగతి ప్రజలకు ఎక్కువ సేవలు చేయాలని ఆశిస్తుందన్నారు.

అంతర్జాతీయ సహకారం నేపథ్యంలో ప్రతి ఖాతాదారుడు ఆర్థిక కార్యకలాపాలు, అభివృద్ధిని ప్రజలకు పరిచయం చేయాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా సహకార అధికారి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరంలో లక్ష సాధనకు క్షేత్రస్థాయిలో విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ కృషి అభినందనీయం అన్నారు.

విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ 406 కోట్ల మూలధనంతో దేశంలోనే 1472 అర్బన్ బ్యాంకులలో మూడవ స్థానం లో నిలవడం గర్వకారణం అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహకార ఉప అధికారి ఏ వెంకటేశ్వరరావు,ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఠాగూర్,ఏలూరు బ్రాంచ్ మేనేజర్ కే కొండబాబు, కనకమాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ ఏలూరు బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ,బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మేనేజర్ నరసింహం, ప్రముఖ న్యాయవాది రామకృష్ణంసి ఆర్‌ఆర్ కళాశాల రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు కన్వీనర్, కోకన్వీనర్లుగా లక్ష్మణ్, కొండ





**నరసాపురం, మేజర్ న్యూస్ :**సిఐటి యు నూతన పట్టణ సమన్వయ కమిటీ కన్వీనర్‌గా కోడి లక్ష్మణ్, కోకన్వీనర్‌గా నోముల కొండ ఎన్నికయ్యారు. గురువారం సిఐటియు కార్యాలయంలో మహాసభ జరిగింది. వీరితోపాటు కమిటీ సభ్యులుగా కోరాడ బద్రి, ఎస్ వెంకటేశ్వర్లు ,వంగ దుర్గ వరప్రసాద్, నవాబతుల హరి, సమతం దుర్గా, ఆకుల నీలిమ, పొన్నాడ మల్లేష్, పైల దుర్గాప్రసాద్, చీరల గంగులు, పిట్ట సురేష్, బోడ సింగప్పారావు, జి ఆజాద్, ముద్రగడ ఉమాదేవి ,ఎం గౌరమ్మ,జి.నాగవేణి తదితరులు ఎన్నికైనరు.అనంతరం మహాసభ తీర్మానాలు చేసింది.ఆక్వా రంగంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఈఎస్ఐ పిఎఫ్ గుర్తింపు కార్డులను కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు కనీస వేతనం 26వేల రూపాయలను కల్పించాలని అసంఘటిరంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డులో నిధులు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి ఖర్చు చేయాలని, ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా డబ్బులు పడని లబ్ధిదారులకు నిబంధనలను సడలించి ప్రతి ఒక్కరికి పథకాన్ని వర్తింపచేయాలని మహాసభ తీర్మానం చేసింది.

## నకిలీ మద్యం వద్దు అంటూ మాజీ ఎమ్మెల్యే 'ముదునూరి' ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**నరసాపురం,మేజర్‌న్యూస్ :**వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నరసాపురం పట్టణం వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. రాయపేటలో గల ఎక్సైజ్ కార్యాలయం వద్ద, పశ్చిమగోదావరి జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు ఆధ్వర్యంలో, "నారా వారి నకిలీ మద్యం" పై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎక్సైజ్ సీఐ రాంబాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ మద్యం ఉత్పత్తి చేసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరింత మంది ప్రాణాలు కోల్పోక ముందే ఈ మద్యన్నీ అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మత్స్యశాఖ కమిషనర్‌ను కలిసిన మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు



**భీమవరం,నరసాపురం ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆదేశాల మేరకుమత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ రామ శంకర్ నాయక్‌ను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు స్థానిక మత్స్యశాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మత్స్యకారుల అభివృద్ధి కోసం మంజూరైన బోట్లు, వలలు, కంటైనర్ లు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉమ్మడి జిల్లాలో 110మందికి యూనిట్లు మంజూరైనట్లు, వీటిలో ఐస్ ప్లాంట్ కూడా ఉన్నట్లు తెలిపారు.ఆక్వా హబ్బు ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కమిషనర్ను వసంతరావు కోరారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాటాడి కనకరాజు తదితరులున్నారు.

# జంగారెడ్డిగూడెం మాస్టర్ ప్లాన్‌కు రాజముద్ర పడడం శుభ పరిణామం

**– టిడిపి పట్టణ అధ్యక్షులు కొం(డ్రెడ్డి కిషోర్**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొం(డ్రెడ్డి కిషోర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విఖరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు,కూటమి కౌన్సిలర్స్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు, కరుటూరి రమాదేవి, వలవల తాతాజీ,తెలగారపు జ్యోతి మాట్లాడుతూ 30 ఏళ్లలో జరగబోయే అభివృద్ధికి జంగారెడ్డిగూడెం పురపాలకసంఘం మాస్టర్ ప్లాన్‌ను ఆమోదముద్ర పడిందని, ఇటీవల ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఇందుకు సంబంధించిన జీవోను విడుదల చేశారని తెలిపారు. దీంతో మాస్టర్ ప్లాన్ పట్టణంలో అమలులోకి వచ్చింది. ఇప్పటి వరకు ఐఎల్ యూపీ మ్యాప్ ద్వారా ప్లాన్లు ఇచ్చేవారని,ఇక నుంచి మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇంటి ప్లాన్లు, ఇతర ప్లాన్లను ఆమోదించనున్నారని అన్నారు. రహదారుల విస్తరణ, అభివృద్ధికి ఈ ప్లాన్ దోహదం పడనుందన్నారు. పట్టణంతో పాటు పరిసరాల్లోని పలు పంచాయతీలను కలిపి 5,156.37 హెక్టార్లతో మాస్టర్ ప్లాన్ రూపొందిం చారు. ఇందులో 2030,77 హెక్టార్లతో 39.38 శాతం నివాస ప్రాంతంగాను,168.37 హెక్టార్లతో 3.27 శాతం వాణిజ్య ప్రాంతంగాను,1,450.41 హెక్టార్లతో 28.13 శాతం వ్యవసాయ జోన్ గాను కేటాయించ నున్నారని, మిగిలిన భూములను విట్రాన్స్ పోర్టు, ప్రొటెక్టడ్, మిక్స్, ప్రజా ప్రయోజనం, రిక్రియేషన్, రవాణా, గ్రీన్ జోన్, బ్లూజోన్ తదితరాలుగా గుర్తించనున్నారని అన్నారు. దీనికి సహకరించిన పార్లమెంటు సభ్యుల పుట్టా మహేష్ కుమార్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలిం గేశ్వర్రావు,సీనియర్ నాయకులు పరిమి సత్య నారాయణ, బొబ్బర రాజుపాల్ కుమార్, తూటికుంట దుర్గారావు, తూటికుంట రాము,గెడా సుబ్ర హ్మణ్యం, తెలగారపు హనుమంతు, తోట సతీష్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో భిక్ష కార్యక్రమం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని గుర్వాయిగూడెంలో గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీహరి హరసత అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో 15వ రోజు బిక్ష దాతలుగా తోర్ల లక్ష్మీపురం వాస్తవ్యులు శ్రీ వీరాస్వామి శిష్య బృందం జరిపించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి, కోశాధికారి కూన పార్వతి,గుంట్ల వెంకటేశ్వరరావు,పల్లేపర కృష్ణారావు,నెక్కలపూడి సూర్యచంద్రరావు,రోకం కృష్ణారావు ఆలయ మేనేజర్ గణేష్ రెడ్డి వచ్చిన భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.

### వచ్చే జనవరిలో ఎస్.వి.కె.పి.డాక్టర్ కే ఎస్ రాజు కళాశాల స్వర్ణోత్సవాలు

**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెనుగొండ ఎస్.వి.కె.పి. డాక్టర్ కే ఎస్ రాజు కళాశాల స్వర్ణోత్సవాలు వచ్చే జనవరి నెలలో జరుగుతున్న సందర్భంగా మండలం లోని మార్టేరు సెంటర్‌లో ఈ నెల 17 శుక్రవారం ఉదయం 10 గంటలకు రోడ్ షో జరుగుతుందని ఉత్సవాల కమిటీ కన్వీనర్ కడలి సుబ్రహ్మణ్యం తెలిపారు. జరుగనున్న స్వర్ణోత్సవాల గురించి ప్రచారంలో భాగంగా కళాశాల కార్యదర్శి, కారస్పాండెంట్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కలిదిండి రామచంద్రరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, కళాశాల కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ రోడ్డు షో లో పరిసర గ్రామాలకు చెందిన కళాశాలపూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని, విజయవంతంచేయాలని ఆయన కోరారు.

## తగ్గిన జీఎస్టీ గురించి అందరూ విధిగా తెలుసుకోవాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** తగ్గిన జీఎస్టీ పట్ల అందరూ విధిగా తెలుసుకొని పూర్తిగా లబ్ధిని పొందాలని పెనుమంట్ర ఎంపీడిఓ ఎన్.ఎన్.జె కృష్ణ మూర్తి అన్నారు. ఏఏ సరుకుల మీద, సేవలు మీద జీఎస్టీ తగ్గిందో వినియోగదారులకు తెలిసేలా బోర్డులను అందరూ డిస్ప్లే చేసి, అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. గురువారం ఉదయం మండలం లోని నెగ్గిపూడి నుండి మార్టేరు సెంటర్ మీదుగా తగ్గిన జీఎస్టీ పై భీమవరం ఆర్‌టి ఏ అధికారి నాగేంద్ర, మండలంలోని పంచాయతీ సెక్రటరీల ఆధ్వర్యంలో బైకులు, ఆటోలతో భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో నెగ్గిపూడి గ్రామ కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వర్లు, మానవతా సంస్థ ప్రతినిధిచిర్ల శ్రీనివాసరెడ్డి (సి.ఎస్.ఆర్.), ఆసు శ్రీను,నెగ్గిపూడి,మార్టేరు ప్రాంత ఆటో ఓనర్లు, డ్రైవర్లు, కార్ ఓనర్స్ పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 23 మందికి ప్రతిభా పురస్కారాలు





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :**మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధికారి పర్యటనలో భాగంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 23 మందికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు సంధ్యా ప్రవళిక ఆధ్వర్యంలో క్లబ్ మెంబర్ సమక్షంలో రోటరీ జిల్లా గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ట్రాఫిక్ పోలీస్ నరసింహారావు ఫైర్ డిపార్ట్మెంట్ అబ్రహం వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ పోస్టల్ డిపార్ట్మెంట్ వెంకటేశ్వరరావు శానిటరీ వర్కర్స్ ఆశా వర్కర్స్ ఏఎన్ఎంలకు అంగన్వాడీ టీచర్స్కు చెస్ ,స్విమ్మింగ్ ఆటల్లో గోల్డ్ మెడల్ సాధించిన వారికి తిరుపతి త్రిపుర రమేష్ గ్రంథాలయశాఖ గద్దే సత్యనారాయణకి మాజీ ఆర్మీ సత్యనారాయణ సాంస్కృతిక భాగం ఎస్ రూప దేవి షార్ట్ ఫిలింలో నేషన్ అవార్డు గ్రహీత ఎల్ నవీన్‌కి,ఇతర రంగాల్లో సేవలందించిన వారికి శెట్టి అండ్ సన్స్ జ్యువలరీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి సౌజన్యంతో మెమెంటో పూలదండ సాలువ సర్టిఫికెట్‌తో సత్కరించడం జరిగింది

ఈ కార్యక్రమానికి జయవరపు సోమశేఖర్ మల్లాది సీతారామరావు,పాలపర్తి శ్రీనివాస్ ,సింగంశెట్టి హరిబాబు,ఆర్థిక సహాయ అందించగా క్లబ్ సభ్యులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### త్వరలో ధాన్యం సేకరణ

### - గోనె సంచుల సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలి



**భీమడోలు,మేజర్ న్యూస్:** మండలంలో ధాన్యం సేకరణ కార్యక్రమం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ కేంద్రాలకు నాణ్యమైన గోనె సంచుల సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలని, తహసిల్దార్ బి.రమాదేవి కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం తహసిల్దార్ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ ముందస్తు కార్యక్రమం సందర్భంగా సమీక్ష ,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిల్లర్లు, కస్టోడియన్ అధికారులు, రైతు భరోసా కేంద్రాల ఇన్చార్జిగా వ్యవహరించే గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ధాన్యం సేకరణ సందర్భంగా తీసు కోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. తేమశాతం విషయంలో స్పష్టత ఉండాలని, రైతులకు మిల్లర్లలకు మధ్య. ఈ విషయమై అవగాహన కల్పించాలని కోరారు. వ్యవసాయ అధికారి ఉషారాణి మాట్లాడుతూ మండలంలో 12,640 ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు జరిగిందన్నారు. మండలానికి 38 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించారని తెలిపారు. దీనికోసం 9.50 లక్షల గోనె సంచులు అవసరం అవుతాయని గుర్తించామన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ భీమడోలు సిఎస్ డిటి భరత్ పాల్గొన్నారు.

### మేరా యువ భారత్ సేవల వినియోగించుకోవాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్:** క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమ సేవలను వినియోగించుకోవాలని, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు బొమ్మ రవికుమార్ కోరారు. భీమడోలు బ్లాక్ స్థాయిలో భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ ,జూనియర్ కళాశాల వేదికగా క్లస్టర్ క్రీడా పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలురకు వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీలు,బాలికలకు అథ్లెటిక్స్ విభాగంలో రన్నింగ్ పోటీలో నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు,బహుమతులను కళాశాల యాజమాన్యం అందజేసింది.

### పాలకొల్లు మాంటిసోరి విద్యార్థులకు వైద్య శిబిరం





**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక లజపతిరాయ్ పేట మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈరోజు విద్యార్థులకు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు స్థానిక విరాట్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ డి సంజయ్‌వర్మ,ఎండి, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు చెరుకూరి సూర్యనారాయణ రాజు ప్రారంభించగా డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ,చిలుకూరి కుమార్, ఉపాధ్యాయులు కిషోర్, పద్మ, శ్రీదేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. క్యాంపు అనంతరం డాక్టర్ సంజయ్ వర్మ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ విద్యార్థులలో ఊబకాయం రాకుండా, ఒత్తిడికి గురవకుండా, చదువుతోపాటు ఆటలపై కూడా శ్రద్ధ వహించే లాగా,శరీర దారుఢ్యంపై అవగాహన పెంచుకునేలాగా, మంచి ఆహారపు అలవాట్లు చేసుకునేలాగా,జంగ్ ఫుడ్స్ –ప్యాకేజీ ఫుడ్స్‌కు దూరంగా ఉండేవిధంగా, శ్రద్ధ వహించాలని సూచించారు.

# నెలాఖాలోగా ప్రభుత్వ వసతి గృహాలలో మరమ్మతులు



**– లక్ష్యా సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు – పూర్తిచేస్తే అభినందనలు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టవలసిన టాయిలెట్స్ నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలు,అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ/వార్డ్ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు, టాయిలెట్లు, త్రాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు కల్పనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బిసి., గురుకుల వసతి గృహాలలో త్రాగునీటిని పరీక్షించి, కలుషిత నీరు సరఫరా అయ్యే చోట ఆర్.ఓ., ప్లాంట్ లు ఏర్పాటుచేయాలని, మంజూరైన టాయిలెట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 52 ప్రభుత్వ వసతి గృహాలకు మరమ్మత్తు పనులు చేపట్టేందువుకు 5. 73 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, వాటిని కూడా నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల భద్రతకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలనీ,వాటిని దగ్గరలోని పోలీస్ స్టేషన్ లలో పర్యవేక్షించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో 390 టాయిలెట్లు మంజూరు కాగా,వాటిలో 313 టాయిలెట్లు పూర్తిచేశారని,మిగిలినవి ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన ద్వారకా తిరుమలలో పారిశుద్ధ్య పరిస్థితులు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ద్వారకాతిరుమల గ్రామంలో పర్యాటకుల ఉపయోగార్థం పబ్లిక్ ప్రదేశాలలో అవసరమైన టాయిలెట్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన అధికారులను అభినందిస్తానని, అదే సమయంలో లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా నిర్దేశించిన సమయంలో లక్ష్యాలను పూర్తిచేసిన భీమడోలు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ ని కలెక్టర్ అభినందించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధబాబు, ఐసిడిఎస్ పీడీ శారద, సిపిఓ వాసుదేవరావు, సమగ్రశిక్ష ఏపిసి పంకజ్ కుమార్,పర్యాటకాభివృద్ధి అధికారి పట్టాభి రామయ్య, వివిధ శాఖ అధికారులు,ప్రభృతులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్‌గా నాగజ్యోతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** హైదరాబాదులో ఐసిఐ ఇంపాక్ట్ క్లబ్ తరఫున ఇంపాక్ట్ క్లబ్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు,డాక్టర్ ఆది ఆదిరెడ్డి ద్వారా మొట్టమొదటిగా నాగజ్యోతి కొనపల స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ గా ట్రైనింగ్ చేసి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది పాల్గొనగా ఏలూరు నుంచి మొదటిగా నాగజ్యోతి ఈ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సర్టిఫికెట్ ద్వారా స్కూల్స్ కాలేజెస్ లో పిల్లలకు మోటివేషన్ ట్రైనర్గా వాళ్లకు ట్రైనింగ్ ఇవ్వడానికి అర్హులయ్యారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ క్లబ్లో రీజనల్ ప్రెసిడెంట్ ,నేషనల్ ప్రెసిడెంట్స్ పాల్గొన్నారు. నాగజ్యోతి ఇలాంటి మరిన్ని ట్రైనింగ్ సర్టిఫికెట్స్ అందుకోవాలని కోరుకుంటూ ఐసిఐ ఏలూరు హైమావతి క్లబ్ ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు

# సృజనాత్మకత,నైపుణ్యాల కోసం ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్

**నూజివీడు,మేజర్ న్యూస్ :**నూజివీడు సబ్–డివిజన్ పరిధిలోనియువతీ యువకులకు తమ సృజనాత్మకత, డిజిటల్ నైపుణ్యాలు ,సామాజిక బాధ్యతను ప్రదర్శించడానికి FROM NUZVID WE LEAD అనే ప్రత్యేక డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించడం జరిగిందని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న చెప్పారు.ఈ ప్లాట్ ఫాం ద్వారా యువత ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవా చర్యలు ,విజయాలను ప్రజలకు చేరవేయడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఈ డిజిటల్ ప్లాట్ఫామ్ ద్వారా సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్, డిజిటల్ మీడియా, కంటెంట్ క్రియేషన్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్,వీడియో అండ్ ఫోటో డాక్యుమెంటేషన్‌ల ద్వారా,ప్రభుత్వం తో పాటు నూజివీడు అభివృద్ధిలో భాగస్వాములు అవ్వవచ్చున్నారు.ఈ సందర్భంగా ఈ నెల 17వ తేదీ ఉదయం 10:30 ని.లకు నూజివీడు సబ్–కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో యువతకు డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా అవుట్‌రీచ్, సృజనాత్మక ఆలోచనలు, సమాజంపై సానుకూల ప్రభావం చూపే మార్గాలు గురించి చర్చించడానికి,తమ ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఆసక్తి కలిగిన సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్స్,యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సూర్య విలేకరి అప్పలరాజు జన్మదిన వేడుకలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక మధురంసు నందు సీనియర్ పాత్రికేయుడు,సూర్య దిన పత్రక విలేకరి మండెల అప్పలరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, పాత్రికేయ వృత్తి పట్ల నిబద్ధతతో అందరినీ కలుపుకు వెళ్లే స్వభావం ఉన్న అప్పలరాజును అభినందించి కేక్ కట్ చేశారు, ఈ కార్యక్రమంలో మద్ద విజయ లాజరస్,రాపాక రవిబాబు,అడ్డాల నరేష్,వానపల్లి భాను ప్రసాద్, బండి శ్రీనుబాబు,కర్ర నాయుడు,పడాల గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# ఎక్సైజ్ సురక్ష యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**– మద్యం బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే కొనుగోలు చేయాలి**

**– జిల్లా అబ్కారీ సహాయ కమిషనర్, ప.గో.జిల్లా ఇంచార్జి అధికారి ప్రభు కుమార్**



**భీమవరం,మేజర్ న్యూస్ :** వినియోగదారులు మద్యం బాటిళ్లపై బార్ కోడ్‌ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం బాటిళ్లను కొనుగోలు చేయాలని ఏలూరు జిల్లా అబ్కారీ సహాయ కమిషనర్, పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జి మద్య నిషేధ అబ్కారీ అధికారి కె.వి.ఎన్ ప్రభు కుమార్ సూచించారు. మద్యం షాపుల్లో విక్రయి స్తున్న మద్యం కల్తీదా ? నాణ్యమైనదా ? అని తెలుసుకోవడానికి వీలుగా ప్రభుత్వం “ఎక్సైజ్ సురక్ష యాప్”ను రూపొందించి వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగదారులైతే గూగుల్ ప్లే స్టోర్ నుండి,ఆపిల్ ఫోన్ వినియో గదారులైతే “https:// play.google.com/ store/ apps/details? idRcom.vishist.aptats” లింక్‌ను తమ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా మద్యం అసలా, నకిలీనా తనిఖీ చేసుకోవచ్చున్నారు. మద్యం షాపులలో కొనుగోలు చేసిన బాటిల్ మూతపై అతికించిన స్టిక్కర్కు ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే బ్రాండ్ నేమ్, సైజ్, బ్యాచ్ నెంబర్, ఎంఆర్పి ధర, ఎవరు తయారు చేశారు, ఏ డిపోకు సరఫరా చేశారు, ఏ మద్యం షాపులో ఆ బాటిల్ అమ్మారు మొదలైన సమాచారం తెలుసుకోవచ్చు అన్నారు.

ఈ సమాచారాన్ని బాటిల్ పై ఉన్న సమాచారంతో సరిపోల్చుకొని సరిపోయినయెడల అది ప్రభుత్వం సరఫరా చేసిన నాణ్యమైన మద్యమని ఒకవేళ ఏటువంటి సమాచారం రాకపోతే అది ప్రభుత్వం సరఫరా చేయని మద్యం అని గుర్తించవచ్చుఅని తెలిపారు. ఈ స్టిక్కర్ బీర్ సీసాలపై అతికించనందున ఈ యాప్‌తో బీర్ బాటిల్ స్కాన్ చేయడానికి వీలుపడదని స్పష్టం చేశారు. ఇకపై ఎవరైనా సోషల్ మీడియా ద్వారా మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం ఉందనే అపోహాలు,వదంతులు సృష్టించి, తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా నకిలీ మద్యానికి తావులేకుండా తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందని ఏలూరు జిల్లా అబ్కారీ సహాయ కమిషనర్, పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జి మద్య నిషేధ అబ్కారీ అధికారి కె.వి.ఎన్ ప్రభు కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అయ్యప్ప దీక్ష దారులకు 90 రోజుల అన్న సమారాధన





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డులో గల అయ్యప్ప స్వామి గుడిలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నుండి అయ్యప్ప దీక్ష దారులకు 90 రోజుల అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభమైంది.

90 రోజుల అన్న సమారాధన కార్యక్రమంలో మొదటి 30 రోజులు స్వర్గీయ కొవ్వూరు గాంధీ రెడ్డి, వారి కుమారుడు స్వర్గీయ హేమమిత్రారెడ్డి ల పేరిట అయ్యప్ప దీక్ష దారులకు కొవ్వూరు అమ్మాజీ బిక్ష ఏర్పాటు చేస్తున్నారు. గురువారం ఉదయం దాత కొవ్వూరి అమ్మాజీ, వారి కుటుంబ సభ్యులు గోపూజ, స్వామి వారి పూజ చేసిన అనంతరం అన్న సమారాధన కు స్వీకారం చుట్టారు. అన్న సమారాధన కార్యక్రమ ఇంచార్జి ద్వారంపూడి దేవరాజ్ రెడ్డి పర్యవేక్షణలో అయ్యప్ప సేవా సమితి ప్రధాన కార్యదర్శి గ్రంధి సత్యనారాయణ, ఇన్చార్జి అధ్యక్షులు సూరపు వెంకటేశ్వరరావు, పూర్వాధ్యక్షులు చెరుకువాడ బంగార్రాజు, శానం గోవిందులు, కమిటీ సభ్యులు ఆదూరి పెద్ద వెంకటేశ్వరరావు, మొక్కరాల రామచంద్రరావు, కోడూరి విజయ్ కుమార్, ముత్యాల కృష్ణ, నల్లమిల్లి గాంధీ రెడ్డి, నయనాల సూరిబాబు, ములగాల జితేంద్ర,, రామరాజు, ఆలయ పెద్దలు సోము నాగేశ్వరరావు గుప్తా, గర్నిపూడి సూరిబాబు, వబిలిశెట్టి నటరాజు, పేరూరి చెంచు సుబ్బారావు, దాత కుటుంబ సభ్యులు కర్రీ వెంకటరెడ్డి, స్వర్ణప్రద దంపతులు, గీతా జ్ఞాన ప్రసూనంబా, కొవ్వూరి ధనమిహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరి గాంధీ రెడ్డి పేరట ప్రతినెల 30 రోజులుగా గత 15 సంవత్సరాల నుండి వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో అన్నసమారాధన జరుగుతుంది. గురువారం పెద్ద ఎత్తున దీక్షాదారులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ముగ్గురు మోటారు సైకిళ్ల దొంగలు అరెస్టు

**– 2లక్షల75వేలు విలువైన 5 వాహనాలు స్వాధీనం**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**తాడేపల్లిగూడెం రూరల్ సర్కిల్ పరిధిలో మోటర్‌బైక్‌లు కాజేసిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని, 2 లక్షల 75 వేల విలువగల 5 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ బిబీ రవి కుమార్ తెలిపారు.స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన పత్రిక సమావేశంలో విలేకరుల సమావేశంలో లో రూరల్ సీఐ రవికుమార్ తెలియజేసిన వివరాలుఈవిధంగాఉన్నాయి.రావిపాడులో బైక్ దొంగతనం జరిగిందంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు పెంటపాడు ఎస్సై కె.సి హెచ్.స్వామి దర్యాప్తు చేయగా చిలకంపాడు లాకులు సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ముగ్గురిని పట్టుకుని విచారించగా వారు ఐదు బైకులు దొంగతనం చేయడంతో పాటు, గుడిలో హుండీ ని కూడా కొల్లగొట్టినట్టు చెప్పారు. నిందితుల ముగ్గురి లో ఒకరు మైనర్ కావడంతో అతనిని జువైనల్ కోర్టుకి పంపి, మిగిలిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులు తణుకు కు చెందిన ర్యాలీ లోకేష్, మానుపాటి దుర్గాప్రసాదు లుగా గుర్తించినట్లు తెలిపారు. కేసు చేదించిన పెంటపాడు ఎస్ఐ స్వామినీ అతనికి సహకరించిన కానిస్టేబుల్స్ అనిల్ కుమార్, మోహన్, నవీన్, హెూంగార్డ్ వెంకటేశ్వరరావు ని రూరల్ సీఐ రవికుమార్ అభినందించారు.

## వ్యాయామంతో మానసిక ఉత్సాహం : రోటరీ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి





**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** వ్యాయమంతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. స్థానిక రోటరీ క్లబ్ కల్పవృక్ష వృద్ధాశ్రమంలో వృద్ధులకు ప్రత్యేకంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు మాదేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యాయామ పరికరాలను గురువారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల మానసిక ఉల్లాసానికి పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని, వ్యాయామం చేయడం వలన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని ఆయన పలు సూచనలను వృద్ధులకు సూచించి, వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి, మామిడి మొక్కను నాటరు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహనికి విద్యార్థుల సౌకర్యార్థం ఐదు సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ శర్మ,రామచంద్రరావు,దారం సత్తిరాజు, చోడి పిండి సుబ్రహ్మణ్యం, గిద్దె మోహన్ రావు, మజ్జి సూరిబాబు, బోనగిరి పాపారావు, యాతం సత్యనారాయణ, మాదేటి అప్పలరాజు, మాటూరి రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పిజ్జా బర్గర్ నూడిల్స్ లాంటి ఫాస్ట్ ఫుడ్ తినడం తగ్గించాలి



**వీరవాసరం,మేజర్ న్యూస్ :** కాపు వనిత క్లబ్ కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వీరవాసరం హైస్కూల్లో నిర్వహించడం జరిగింది. వనిత క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.లక్ష్మి కళ్యాణి మాట్లాడుతూ పిజ్జా బర్గర్ నూడిల్స్ లాంటి ఫాస్ట్ ఫుడ్ తినడం తగ్గించాలి ఇంట్లో చేసిన పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ పౌష్టికా ఆహారం అందిస్తున్న అంగన్ వాడీ టీచర్స్ తీసుకొచ్చిన వంటకాలను పిల్లలకు ఆ ఆహారం పౌష్టిక వివరాలు గురించి తెలియజేసిన బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇస్తున్న ఐదుగురు అంగన్వాడీ టీచర్స్ కి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాపు సర్వీస్ క్లబ్ అధ్యక్షులు గుండా రామకృష్ణ, కుంచె వేణు, అల్లంశెట్టి అన్నపూర్ణ, మల్లిపూడి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా సాగు రైతులు తప్పనిసరిగా సిఐఐఏ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి







**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరము నందు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బ్రాకిష్ వాటర్ ఆక్వా సాగు రైతులతో, మత్స్యశాఖ అధికారులతో సమావేశమై సిఐఐఏ రిజిస్ట్రేషన్ పై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశంలోనే పశ్చిమగోదావరి జిల్లాను ఎంపిక చేసి బ్రాకిష్ వాటర్ క్లస్టర్ కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. దీనివలన కేంద్ర ప్రభుత్వం సిఐఐఎ కింద మంజూరు చేసే ప్రయోజనాలను పొందడానికి వీలవుతుందని తెలిపారు. జిల్లాలో 17,100 ఎకరాలు బ్రాకిష్ వాటర్ ఆక్వా సాగులో ఉందని, బ్రాకిష్ వాటర్ ఆక్వా రైతులందరూ తప్పనిసరిగా సిఐఐఎ రిజిస్ట్రేషన్ లను అక్టోబర్ నెలాఖరులోపుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో బ్రాకిష్ వాటర్ సాగులో మొగల్తూరు మండలంలో ఐదు రెవిన్యూ గ్రామాలు,నరసాపురం మండలంలో ఆరు రెవెన్యూ గ్రామాలు, యలమంచిలి మండలంలో, భీమవరం మండలంలో రెండేసి చొప్పున రెవిన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. సముద్ర తీరానికి రెండు కిలోమీటర్ల దూరం, ఉప్పునీటి సాగు కాలువలకు రెండు వందల మీటర్ల దూరంలో సాగు చేసేవి మాత్రమే బ్రాకిష్ వాటర్ సాగు పరిధిలోకి వస్తాయన్నారు. రైతులందరూ సంబంధిత డాక్యుమెంట్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.జిల్లాలో ఫ్రెష్ వాటర్ కింద 1,32,503.91 ఎకరాలలో ఆక్వా సాగు విస్తీర్ణం ఉందని, ఇప్పటివరకు 56,881.8 ఎకరాల విస్తీర్ణంలోని రైతులు అప్పడా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడం జరిగిందని, మిగిలిన వారు త్వరగా తన పూర్తి చేసుకుంటేనే ప్రభుత్వ రాయితీలను పొందగలరని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ అయ్యా నాగరాజా, ఏడిలు ప్రసాద్, ఎల్ ఎల్ ఎన్ రాజు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్, యంగ్ ప్రొఫెషనల్ క్రిష్ణ రెడ్డి, బ్రాకిష్ వాటర్ సాగు ఆక్వా రైతులు, వి ఎఫ్ ఏ లు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సమావేశాలు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల కామ్రేడ్ పూడి సుబ్బారావు ప్రాంగణంలో శుక్ర, శని వారాల్లో ఏఐటియుసి రాష్ట్ర సమితి సమావేశాలు జరగను న్నాయని నిర్వాహకులు తెలియజేశారు. కార్మికుల సమస్యలు వాటి పరిష్కారంపై లోతుగా చర్చించడం జరుగుతుందని ఎఐటియుసి నాయకులు తెలియజేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి సుమారు 150 మంది రాష్ట్ర నాయకులు కౌన్సిల్ సభ్యులు హాజరు కానున్నారని రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసనపూడి సోమ సుందర్ తెలియజేశారు.ఏఐటీయూసీ ముఖ్య నాయకులు ఓసూరి వీర్రాజు,మందలపర్తి హరీష్ కలింగ లక్ష్మణరావు లక్ష్మీనారాయణ శ్రీనివాసరావు ఆదినారాయణ కుమారస్వామి తదితరులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## 1,2,3,4 తేదీలలో ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర రాజకీయ తరగతులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నవంబరు 1,2,3,4 తేదీలలో ఏలూరులో జరిగే ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర రాజకీయ తరగతులు, రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని ఐ.ఎఫ్.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు పిలుపు నిచ్చారు. గురువారం సాయంత్రం ఆర్.ఆర్. పేటలో ప్రచారం నిర్వహిం చారు. ప్రజల నుండి విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడుతున్న ఐ.ఎఫ్.టి.యు. కార్యకర్తలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు ఈ తరగతులు నిర్వహిస్తున్నదని వివరిం చారు.పేదప్రజల బలమే తప్ప ఆర్థిక బలం లేని ఐ.ఎఫ్.టి.యు.ని ప్రజలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర సహాయ కార్య దర్శి యు.వి, నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు.నగర నాయకులు పల్లి గంగరాజు,ఎన్ .నెహ్రూ బాబు,విజయ్,రమణ,శ్రీను, అప్పారావు ,రాము ,వెంకటేశ్వరరావు, దుర్గారావు,పి.డి.ఎస్.యు.జిల్లా అధ్యక్షులు కె.నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ పునర్నిర్మించాలి : పిడిఎస్‌యు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నెల 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏలూరు కోట దిబ్బలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది పి.డి.ఎస్. యు జిల్లా అధ్యక్షుడు కాకినాని తెలిపారు అయితే ప్రధాన గేటు ఉండగా అది సరిపోదు అన్నట్టు గేటు పక్కన ఉన్నటువంటి గోడ ని కూల్చివేసి ఆ దారి గుండాలోనికి వాహనాలు,ఆటోలని తీసుకె ళ్లడం జరిగిందన్నారు. అయితే కార్యక్రమం జరిగి పది రోజులు అయినప్పటికీ కూడా ఆ గోడ మరలా కట్టకపోవడం వలన అనేక రకాల ఇబ్బందులు వస్తున్నాయి నాని అన్నారు. రాత్రిపూట ఆకతాయిలు వచ్చి అక్కడ ఉన్నటువంటి పాఠశాల,కళాశాలకు సంబంధించిన ఆస్తులను డామేజ్ చేస్తున్నారు. కావున వెంటనే ఆ గోడ నిర్మాణం చేయాలని కాకి నాని డిమాండ్ చేశారు.